మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ /వనపర్తి / జోగుళాంబ గద్వాల /నారాయణపేట



## నేడు దేవరకద్రకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాక..!

- ప్రజా ఆశీర్వాద సభకు పూర్తయిన ఏర్పాట్లు
- ప్రభుత్వ బాలుర పాఠశాల సమీపంలో బహిరంగసభ
- ఏర్పాట్లను పర్యవేక్షించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల


సభాస్థలిని పరిశీలిస్తున్న ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

**దేవరకద్ర,నవంబరు 05 ప్రభాతవార్త:** దేవరక ద్రకు సోమవారం బీఆర్ఎస్ అధినేత కే. చంద్రశేఖర్‌రావు వస్తున్నారు.తెలంగాణ అసెంబ్లి ఎన్నికల నేపథ్యంలో దేవరకద్రలో బీఆర్ఎస్ ప్రజాఆశీర్వాద సభను ఏర్పాటు చేస్తుంది.ఈ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొనడానికి కేసీఆర్ వస్తున్నారు.దీనికి గాను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వె ంకటేశ్వర్‌రెడ్డి అధ్వర్యంలో పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి.స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల సమీపంలో ఈ ప్రజా ఆశీర్వాద సభను ఏర్పాటు చేస్తున్నారు.ఈ సభకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముఖ్య అతిథిగా హాజరవుతున్నారు. సభ స్థలంలో హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేశారు.గత అసెంబ్లి ఎన్నికల సందర్భంగా కూడ అప్పట్లో కేసీఆర్ దేవరకద్రకు వచ్చారు. ఇప్పుడు మళ్లీ తెలంగాణ అసెంబ్లి ఎన్నికల నేపథ్యంలో దేవరకద్రలో బీఆర్ఎస్ ఏర్పాటు చేసే ప్రజా ఆశీర్వాద భహిరంగసభలో పాల్గొనడానికి కూడ కేసీఆర్ దేవరకద్రకు వస్తున్నారు.ఆ రోజు ఉదయం 10గంటలకు కేసీఆర్ దేవరకద్రకు వస్తున్నారు.దీనికి గాను గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నారు.

**ఏర్పాట్లను పర్యవేక్షించిన ఆల..** సోమవారం జరిగే ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొనడాని కేసీఆర్ వస్తున్న సందర్బంగా ఏర్పాట్లను బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి పార్టీ నాయకులతో కలసి పరిశీలించారు.సభకు వచ్చే పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆయన ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న వారికి సూచించారు. కేసీఆర్ దేవరకద్రకు వస్తున్న సందర్బంగా దేవరకద్ర నియోజకవర్గంలోని అన్ని మండలాల బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అనుబంద సంఘాల నాయకులు,రైతులు అధికసంఖ్యలో హాజరుకావాలని ఆల కోరారు.

## గాంధీభవన్ ఎదుట వ్యక్తి ఆత్మహత్యాయత్నం..!

**కాంగ్రెస్ పార్టీ అయినా మమ్మల్ని ఆదుకోవాలి**

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 5 ప్రభాతవార్త :** హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఆదివారం ఉదయం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఓ వ్యక్తి పెట్రోల్ పోసుకుని నిప్పంటించేందుకు ప్రయత్నించాడు. వెంటనే అక్కడున్న కాంగ్రెస్ కార్యకర్తలు గమనించి అతన్ని అడ్డుకున్నారు. అనంతరం మీడియాతో బాధితుడు ఆవేదన వెల్లడించారు తనపేరు భాస్కర్ అని మక్తల్ నియోజకవర్గం చిత్తనూరు గ్రామానికి చెందిన వ్యక్తినని వెల్లడించాడు. తన గ్రామాన్ని కాపాడాలని కాంగ్రెస్ పార్టీని కోరారు. తమ గ్రామంలో ఇథనాల్ కంపెనీ ఏర్పాటు చేయవద్దని, ఇథనాల్ కంపెనీ ఏర్పాటు చేస్తే తమ ఊరికి నష్టం జరుగుతుందని భాస్కర్ ఆవేదన వ్యక్తం చేశాడు. ఇథనాల్ కంపెనీ ఏర్పాటు చేయకుండా పోరాటం చేయాలని భాస్కర్ కాంగ్రెస్‌ను కోరారు. ఈ గ్రామం నుండి గతకొన్ని రోజుల క్రితం పోలీసులకు, గ్రామస్తులకు జరిగిన గొడవలో దాదాపు 200ల మంది వరకు అరెస్టు చేసి ఎక్కడంటే అక్కడ తరలించారని వారందరిని కాపాడాలని దానికి కాంగ్రెస్ పార్టీ పూర్తిగా మద్దతు ఇవ్వాలని ఆ యువకుడు కోరినట్లు సమాచారం


గాంధిభవన్ ఎదుట చిత్తనూరు గ్రామానికి చెందిన వ్యక్తి ఆత్మహత్య యత్నం చేసిన దృశ్యం

## జకినాలపల్లి రూపురేఖలు మారాయి..

**ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో కారెక్కిన 100 మంది కాంగ్రెస్ నాయకులు**

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 5 ప్రభాతవార్త :** గత పదేళ్లలో జకినాలపల్లి గ్రామం చాలా మారిందని, సిసి రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేసుకున్నామని, గ్రామంలో కొన్నేళ్లుగా అసంపూర్తిగా ఉన్న పనులు మొదలు పెట్టుకున్నామని, తెలుపుతూ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులయ్యే పార్టీలో చేరుతున్నట్లు జకినాలపల్లి గ్రామ కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. జడ్చర్లలోని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఉరుకొండ మండలం జకినాలపల్లి నుండి సుమారు (100) మంది కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారందరికి ఎమ్మెల్యే కండువా కప్పి బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ తమ గ్రామంతో పాటు, నియోజకవర్గం కూడా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ఇంతటి అభివృద్ధి మంచి చేస్తున్న ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని బిఆర్ఎస్‌లో చేరినట్లు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జకినాలపల్లి అభివృద్ధితో పాటు గ్రామంలో పేదల ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం లక్షలాది రూపాయలు సీఎం సహాయనిధి నుండి మంజూరు చేయించామని తెలిపారు.


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**బైండ్ల సంఘం ఆధ్వర్యంలో 100 మంది చేరికలు...** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పథకాలు యధావిధిగా కొనసాగాలని జడ్చర్ల బైండ్ల సంఘం ఆధ్వర్యంలో దాదాపు 100 మంది సభ్యులు ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి మద్దతు తెలుపుతూ ఏకగ్రీవంగా తీర్మాణించామని వారు లక్ష మెజార్టీతో గెలుపొందడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.



## కంట్రోల్ రూమును తనిఖీ చేసిన కలెక్టర్ కోయ శ్రీహర్ష

**నారాయణపేట ప్రతినిధి, నవంబరు 5 ప్రభాతవార్త :** సాధారణ ఎన్నికల నిబంధనల ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులు నమోదు చేయాలని, జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఆదివారం నారాయణపేటలోని కంట్రోల్ రూమ్‌ను ఆకస్మికంగా తనిఖీచేశారు.ఈసందర్భంగా రిజిస్టర్లు పరిశీలించి సి విజిల్, 1950 వచ్చిన ఫిర్యాదులను పరిశీలించారు. ఎఫ్ఎస్‌టి ఎహికల్స్ జిపిఎస్ ఫ్లయింగ్ స్క్వాడ్ వెహికల్‌కి ఉన్న, పిటిజడ్ కెమెరా ద్వారా వెహికల్ మానిటరింగ్ సిస్టంను తనిఖీ చేసి, సిబ్బంది అప్రమత్తంగా ఉండి వచ్చే ఫిర్యాదులను నమోదు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌డిసి రాజేందర్‌గౌడ్ పాల్గొన్నారు.


కంట్రోల్ రూమ్‌లో రికార్డులను పరిశీలిస్తున్న కలెక్టర్

# దేవరకద్రలో గెలుపు ఎవరిది..!



- 2009 నుంచి నియోజకవర్గంగా కొనసాగింపు
- స్వరాష్ట్రంలో బీఆర్ఎస్‌దే హవా..
- రెండు సార్లు రెండో స్థానంలో నిలిచిన కాంగ్రెస్
- ఈసారి ప్రత్యేకంగా ఫోకస్ పెట్టిన చేయిగుర్తు నేతలు
- నేటికీ అభ్యర్థిని ప్రకటించని బీజేపీ


ఆల వెంకటేశ్వర్‌రెడ్డి


జిఎంఆర్ కాంగ్రెస్


బీజేపీ ?

**మహబూబ్‌నగర్‌బ్యూరో, నవంబర్5, ప్రభాత వార్త:** ఎన్నికలకు ఇంకా 25రోజులే సమయం ఉండడంతో అభ్యర్థులు స్పీడు పెంచారు. కొన్ని ప్రాంతాల్లో కాంగ్రెస్ -బీఆర్ఎస్ పార్టీలు నువ్వా నేనా అంటూ పోటీ పడే అవకాశం కల్పిస్తున్నది. ఇదలి ఉంటే బీజేపీ ఇంకా మూడో జాబితా ప్రకటించకపోవడంతో పార్టీ శ్రేణులు కొంత గందరగోళం నెలకొన్నది. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని దేవరకద్ర 2009లోనే ప్రత్యేక నియోజకవర్గంగా ఏర్పాటైంది. ఇప్పటికీ మూడు సార్లు సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. 2009లో ప్రధానంగా టీడీపీ, కాంగ్రెస్ మద్యే పోటీ ఉన్నా..కాంగ్రెస్ అభ్యర్థి స్వర్ణసుధాకర్‌రెడ్డిపై టీడీపీ అభ్యర్థి సీతా దయకర్‌రెడ్డి 19036 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఇండిపెండెంట్ అభ్యర్థిగా రావుల రవీంద్రనాథ్‌రెడ్డి, ప్రజారాజ్యం పార్టీ అభ్యర్థిగా జేపీఎన్‌సీ ఈ రవికుమార్ పోటీ చేసి మూడు నాలుగో స్థానాల్లో నిలాచారు. ఇదిలా ఉండగా 2014 లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీన్ మొత్తం మారింది. తెలంగాణ వాదం బలంగా ఉండడంతో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బరిలో నిలిచి 66354 ఓట్లు సాధించి కాంగ్రెస్ అభ్యర్థి డోకూరు పవన్‌కుమార్‌రెడ్డిపై గెలుపొందారు. 2018లోనూ అభివృద్ధి, సంక్షేమ నినాదంతో ముందుకెళ్లిన బీఆర్ఎస్ అభ్యర్థి ఆల 96,130 ఓట్లతో పొంది కాంగ్రెస్ అభ్యర్థిపై 35248 ఓట్ల ఆధిక్యంతో గెలుపొందారు.

**ఆల వెంటే జనం..**

నియోజకవర్గంలో ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆల వెంకటేశ్వర్‌రెడ్డి గట్టిగా పోటీ ఇచ్చే అవకాశం ఉన్నది. ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా ఇంటింటికీ చేర్చడంతోపాటు కార్యకర్తలు, ప్రజలతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉండడం ఆయనకు ప్లస్‌గా నిలుస్తున్నాయి. దీనికి తోడే కర్వెన రిజర్వాయర్ పనులు పూర్తి కావడం రానున్న రెండు నెలల్లో నీళ్ల తీసుకొచ్చే అవకాశం ఉండడంతో రైతులు ఆయనకే మొగ్గు చూపుతున్నారు. గతంలో ఎన్నడూ చేయలేనంతగా అభివృద్ధి చేయడం పల్లెలు, పట్టణాలకు సంక్షేమ పథకాలు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందివ్వడంతో సఫలం అయ్యారు.

**కాంగ్రెస్ నుంచి పోటీ..**

ఆలకుకాంగ్రెస్‌అభ్యర్థి జి మధుసూదన్‌రెడ్డి (జీఎంఆర్) పోటీ ఇచ్చే అవకాశం కనిపిస్తున్నది. గత రెండేండ్లుగా నియోజకవర్గంలో ఉండడం తోపాటు పార్టీ క్యాడర్ బలోపేతానికి కృషి చేశారు. దీనికి తోడు ప్రభుత్వం వ్యతిరేఖ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సభలు సమావేశాలు నిర్వహించారు. గతంలోనే పార్టీ టికెట్ ఆశించిన జి మధుసూదన్‌రెడ్డి పార్టీ అధిష్టానం మేరకు టికెట్ పవన్‌కుమార్‌రెడ్డికి అవకాశం కల్పించారు. తదనంతరం పవన్‌కుమార్‌రెడ్డి బీజేపీలో చేరారు. ప్రస్తుతం జీఎంఆర్‌కు టికెట్ ఇచ్చినా దేవరకద్రకు చెందిన బీసీ నేత కాటం ప్రదీప్‌గౌడ్, ప్రశాంత్‌రెడ్డి ఆయనకు వ్యతిరేఖంగా ఉండడం జీఎంఆర్‌కు ఇబ్బందిగా మారునున్నది. బీసీ వర్గం నుంచి సుమారు 50శాతం ఓట్లు ఉన్నందునా తనకే సీటు ఇవ్వాలని కాటం కోరుతున్నారు. ఇదిలా ఉండగా బీజేపీ అభ్యర్థిని నేటికీ ప్రకటించకపోవడం గమనార్హం. బీజేపీ నుంచి సుదర్శన్‌రెడ్డి, ఎగ్గని నర్సింహులు టికెట్ ఆశిస్తూ పోటీలో ఉన్నారు.

నియోజకవర్గం వివరాలు

**పేరు** : దేవరకద్ర నియోజకవర్గం

**మండలాలు :**8 (దేవకరద్ర, చిన్నచింతకుంట, భూత్పూర్, మూసాపేట, అడ్డాకుల, కొత్తకోట, మదనాపురం, కౌకుంట్ల)

**మున్సిపాలిటీలు:** 2 (కొత్తకోట, భూత్పూర్)

**పోలింగ్ కేంద్రాలు : 285**

--------------------

**మొత్తం ఓటర్లు: 217884**

**మహిళలు : 108405**

**పురుషులు : 109477**

## అవుట్ ఆఫ్ కవరేజ్ ఏరియా వ్యక్తులు మనకెందుకు..!

**ఏనుగొండలో ఎన్నికల ప్రచారంలో మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, నవంబరు 5 ప్రభాతవార్త :** ప్రస్తుతం మహబూబ్‌నగర్‌లో పోటీలో ఉన్న కాంగ్రెస్ అభ్యర్థికి ఎన్నికల తర్వాత ఫోన్ చేస్తే మీరు డయల్ చేసిన వ్యక్తి అందుబాటులో లేరు. మీరు ప్రయత్నిస్తున్న వ్యక్తి కవరేజ్ ఏరియాలో లేరని వస్తుందని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్ విమర్శించారు. కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు ఎప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉన్నవారు కాదన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని వార్డు నం.2 పరిధిలోని ఏనుగొండలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అనంతరం చౌరస్తాలో మంత్రి ప్రసంగించారు. రెండున్నరేళ్లుగా ఎమ్మెల్యేగా పనిచేసి ఈ నియోజకవర్గానికి కాంగ్రెస్ అభ్యర్థి చేసిందేమి లేదని మంత్రి విమర్శించారు. కనీసం తన ఇంటిముందు డ్రైనేజీ పనులు కూడా చేయించలేకపోయిన అసమర్థుడని అన్నారు. పేదలు కష్టాల్లో ఉన్నప్పుడు ఏ మాత్రం పట్టించుకోని వ్యక్తి ఇప్పుడు పదేళ్ల తర్వాత ఏ మొహం పెట్టుకొని ఓట్లు అడిగేందుకు వచ్చాడని ప్రజలు విమర్శిస్తున్నారని అన్నారు. రోడ్డు విస్తరణ వల్ల ఏనుగొండకు ఎంతో ప్రయోజనం కలిగిందని, అభివృద్ధికి అవకాశం ఏర్పడిందని మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. రోడ్డు విస్తరణలో ఇండ్లు, స్థలాలు కోల్పోయిన వారికి పరిహారం అందించామని, ఇండ్లను కేటాయించామని తెలిపారు. అప్పన్నపల్లి ఆర్వోబి పదేళ్లుగా పెండింగ్‌లో ఉండగా తాను ఎమ్మెల్యే అయిన వెంటనే వెంటపడి పూర్తి చేయించామన్నారు. రెండో ఆర్‌ఓబిని కేవలం ఏడాది వ్యవధిలో అద్భుతంగా నిర్మించడంతో పాటు సెంట్రల్ లైటింగ్ పనులు కూడా పూర్తి చేస్తామన్నారు. అభివృద్ధి కావాలంటే బిఆర్ఎస్ పార్టీకి ఓటేయాలన్నారు.

**ప్రజలకు దూరంగా ఉన్న వ్యక్తిని దూరం పెట్టండి**

**మాజీ మంత్రి పి చందశేఖర్**

మళ్లీ మంత్రి వి. శ్రీనివాస్‌గౌడ్‌ను గెలిపిస్తే ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి భవిష్యత్తులోనూ అలాగే కొనసాగుతుందని మాజీ మంత్రి చంద్రశేఖర్ తెలిపారు. తాను మంత్రిగా ఉన్నప్పుడు ఏనుగొండలోరూ. 5 వేలకి ఎకరా లభించేదని ఇప్పుడు అది రూ. 5 కోట్లకు చేరుకుందని మాజీ మంత్రి తెలిపారు. ఒకప్పుడు ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలు పేదలని ఇప్పుడు ఇక్కడి వారంతా కోటీశ్వరులని ఆయన అన్నారు. ఎమ్మెల్యేగా ఓడిపోయిన తర్వాత పదేళ్ల ప్రజలకు దూరంగా ఉన్న వ్యక్తి రాత్రికి రాత్రి కాంగ్రెస్ టికెట్ తెచ్చుకుని పోటీలో ఉన్నాడని ఎన్నికలు అయిపోగానే మళ్లీ ప్రజలకు ముఖం చేటేస్తాడని తెలిపారు. ఇలాంటి వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. మళ్లీ శ్రీనివాస్‌గౌడ్‌ను లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపిస్తే ఆయన కష్టపడి పెద్ద ఎత్తున కంపెనీలను తీసుకువస్తారని ఆయన అన్నారు. మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, డిసిసిబి ఇంఛార్జి ఛైర్మన్ కె. వెంకటయ్య, జిల్లా గొర్రెల కాపరుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు శాంతన్నయాదవ్, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షుడు గోపాల్ యాదవ్, కౌన్సిలర్ వనజ తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## అవకాశమివ్వండి... అభివృద్ధి చేస్తా..!

**- బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి తల్లోజు ఆచారి**

**కల్వకుర్తి,నవంబర్ 05 ప్రభాతవార్త:** గతంలో 2 సార్లు అతి తక్కువ ఓట్లతో ఓటమి పాలైన తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అందలమెక్కిస్తానని బీజేపీ అసెంబ్లీ అభ్యర్థి తల్లోజు ఆచారి అన్నారు. కల్వకుర్తి మండలం పంజుగుల, తుర్కలపల్లి, రఘుపతిపేట గ్రామాల్లో ఆదివారం స్థానిక నాయకులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజుల మహిళలు ఆచారికి ఘన స్వాగతం పలికారు. ఆచారి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీజేపీ పార్టీలో చేరడంతో పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆచారి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ప్రజలందరు తన అభివృద్ధికి ప్రాధాన్యతనిచ్చి బీజేపీ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేద ప్రజల కోసం అన్నదాతలు, నిరుద్యోగుల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని, పేదల కోసం ఉచితంగా రేషన్ బియ్యం అందిస్తూ పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో గ్రామాల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టారని, సమర్థవంతమైన పాలన బీజేపీతోనే సాధ్యమైందని, ప్రజలందరు బీజేపీని ఆదరించి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ పార్టీ సీనియర్ నాయకులు బండేలా రాంచంద్రారెడ్డి, కృష్ణగౌడ్, శేఖర్‌రెడ్డి, సురేందర్‌గౌడ్, రవి, రమేష్, శ్రీనివాస్‌రెడి , రాంరెడ్డి, జంగయ్య, రమేష్, మల్లిఖార్జున తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న తల్లోజు ఆచారి

## బహుజన ఆడబిడ్డకు హారతి పట్టిన పల్లెజనం..

**50 ఏండ్ల చరిత్రలో నలిగిన ఎస్సి, ఎస్టి, బీసీ,**
**మైనార్టీ బిడ్డల ఆశ జ్యోతి సరితమ్మకు ఘన స్వాగతం పలికారు**
**గట్టు మండలం తారపురం, జోగన్ గట్టు గ్రామాలలో ఎన్నికల ప్రచారంలో**
**కాంగ్రెస్ పార్టీ గద్వాల ఎమ్మెల్యే అభ్యర్థి సరితమ్మ**

**గద్వాల ప్రతినిధి నవంబర్ 5 ప్రభాతవార్త:** గద్వాల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరితమ్మకు ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ బిడ్డలు పల్లె పల్లెనా ఆడబిడ్డలు అన్నలు తమ్ముళ్లు హారతి పాడుతూ గట్టు మండల పరిధి లోని తారపురం, జోగన్ గట్టు ప్రజలు స్వాగతం పలికారు. 50 ఏండ్ల బంగ్లా రాజకీయాలకు నలిగిన బహుజన బిడ్డలకు భరోసా రావడంతో మహిళలు, కాంగ్రెస్ అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో సరితమ్మకు నీరజనాలు పట్టారు. భవిష్యత్తు తరాలకు దిక్సూచిగా నీళబద్ధ సరితమ్మ ధైర్యానికి మేధావులు సైతం జేజేలు కొడుతున్నారు. రాజకీయ నాయకులు చరిత్రను వారు చేసే మంచి పనులు చరిత్ర చెప్పుకోవాలే తప్ప తమ చరిత్ర తామే చెప్పుకునే దుస్థితికి వచ్చిందంటే వాడే ధర్మం గురించి మాట్లాడుతారని చరిత్ర చెబుతుంది. యుద్ధ రంగంలోకి దూకిన తర్వాత ధర్మం గురించి మాట్లాడితే యుద్ధం ఆగదు ప్రాణం నిల్వదు పోరాడటం తప్ప వేరే గత్యంతరం ఉండదని, యుద్ధరంగం నుండి తప్పుకున్న తర్వాత యుద్ధం గురించి మాట్లాడటం అవివేకం అలాంటి వ్యక్తులు గురించి చర్చించుకోవడం అనవసరం, సరితమ్మకు జై కొట్టు మీ పిల్లల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని సరితమ్మ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ గ్యారెంటీ కార్డు మహాలక్ష్మి పథకం మహిళలకు ప్రతి నెల 2500, కేవలం 500 కే వంట గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో మహిళలు ఉచిత ప్రయాణం, రైతు భరోసా పథకం ప్రతి ఏటా రైతులకు 15000 వేలు,కౌలు రైతులకు ఎకరానికి ఏడాదికి 12000 వేలు వ్యవసాయ కూలీలకు వరి పంటలకు క్వింటాల్‌కు 500 రూపాయలు బోనస్ , గృహ జ్యోతి పథకం ప్రతి కుటుంబానికి ప్రతి నెల 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇల్లు పథకం ఇల్లు లేని వారికి ఇంటి స్థలం మరియు ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు, ఉద్యమకారులు, 250 చ.గ ఇంటి స్థలం, యువ వికాసం పథకం విద్యార్థులకు రూ.5లక్ష విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో


మాట్లాడుతున్న అభ్యర్థి సరిత



- మిగతా2లో..

# వడ్డెరలు శ్రమజీవులు కష్ట జీవులు..!

**లోకానికి ఇండ్లు కట్టుకోవడానికి రాళ్లు కొట్టిన వాళ్లు మీరు...**
**సుత్తి పట్టిన మీరు మీ పిల్లల చేతిలో పెన్ను పెట్టాలి**
**వారి ఉన్నత స్థానాలకు ఎదగేలా ప్రోత్సహించాలి**
**వడ్డెర సంఘం ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి.**
**నిరంజన్ రెడ్డి పాల్గొన్న మాజి ఎమ్మెల్యే.**
**రావుల.జడ్పీచైర్మన్.లోక్ నాథ్ రెడ్డి**


మాట్లాడుతున్న మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి,నవంబర్ 5,ప్రభాతవార్త :** వడ్డెరలు శ్రమజీవులు కష్ట జీవులని..లోకానికి ఇండ్లు కట్టుకోవడానికి రాళ్లు కొట్టిన మీరు....మీ పిల్లల చేతిలో పెన్ను పెట్టి, వారి ఉన్నత స్థానాలకు ఎదగేలా ప్రోత్స హించాలని రాష్ట్ర వ్యవసాయ మంత్రి.సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో వడ్డెర సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్డెర సంఘం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి హాజరయ్యారు,ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావుల చంద్ర శేఖర్ రెడ్డి,జడ్పి చైర్మన్. లోక్ నాథ్ రెడ్డిలు హాజరైయ్యారు.ఈ సందర్బంగా మంత్రి.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ గత తరంలో చాలా మంది వడ్డెరలు విద్యకు దూరంగా ఉండేవారు కానీ నేడు చాలా మంది పిల్లలు ఇప్పుడు చదువుకుంటూ ఆనందంగా ఉన్నారని అన్నారు.ఘనపురం రాళ్ళ గోడలు,ఏచెరువు, ఏగుడి ఆయిన రాళ్లను తొలచి ఎలా ఏ నిర్మాణంకు మొదటి పాత్ర పోషించేది వడ్డెరలు ఎంతో గొప్ప వారని కొనియాడారు.గతంలో చేతితో కొట్టే వారు రాను రాను అందుకు సంబంధించిన మిషన్లు వచ్చాయని,సుత్తి పట్టిన మీరు మీ పిల్లల చేతిలో పెన్ను పెట్టి వారిని ఉన్నత స్థానాలకు ఎదిగేలా చూడాలన్నారు.వడ్డెర సంఘం కమ్యూనిటీ హాల్ కావాలని గతంలో కోరగా స్థలం కేటాయించడం జరిగిందని,రాబోయే రాజుల్లో సుందరమైన భవనాన్ని నిర్మిస్తామన్నారు.మీరు ఆర్థికంగా ఎదగడమే కాకుండా పది మందికి సహాయ పడుతూ రాజకీయాల్లో ఎదగాలన్నారు.నవంబర్ 30 వ తేదీలో జరిగే ఎన్నికల్లో.. ప్రజలు మరోసారి ఆశీర్వది స్తే ప్రజల మధ్యలో సేవకుడిలా ఉంటూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతానని అన్నారు.

**కలిసి కట్టుగా పనిచేద్దాం...**
**బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిద్దాం..**
**మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి**

వనపర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి నిరంజన్ రెడ్డి గెలుపు కోసం అందరం కలిసి కట్టుగా పనిచేయాలని మాజి ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా 100 ఏండ్ల భవిష్యత్ దృష్టిలో పెట్టుకుని మంత్రి నిరంజన్ రెడ్డి పని చేస్తున్నారని, అనుక్షణం ప్రజల అభివృద్ధి కోసం నిరంతరం పనిచేసే వ్యక్తి మంత్రి నిరంజన్ రెడ్డి అని కొనియాడారు.నాడుకలలు గన్నా పనులను తెలంగాణ ఏర్పాటు అయిన తరువాత సీఎం కేసీఆర్,మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో పనులు పూర్తి చేసి ప్రజల కండ్ల ముందు పెట్టారని అన్నారు.ప్రతి ఎకరాకు నీళ్లు తీసుకుని వచ్చేందుకు ఎన్నో ప్రణాళికలు రచించి సాగునీళ్లు తీసుకు రావడం వల్ల రైతన్నలు అందరు ముద్దుగా నీళ్ల నిరంజన్ రెడ్డి అని పిలుచుకుంటున్నారని పేర్కొన్నారు.

**వడ్డెరులు పెద్ద ఎత్తున రావడం ఆనందంగా ఉంది :**
**జిల్లా పరిషత్ చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి**

వడ్డెరలు ఇంత పెద్ద ఎత్తున రావడం చాలా ఆనందంగా ఉందని జిల్లా చైర్మన్ లోక్ నాథ్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి అన్ని కులాల మీద వారికి కావాల్సిన న్యాయమైన డిమాండ్లు మీద పూర్తి అవగాహన కలిగి ఉన్నారని అన్నారు.నిరంజన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల సమన్వయ కర్త వంగూర్ ప్రమోద్ రెడ్డి,జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు గట్టు యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్ గౌడ్,కౌన్సిలర్లు నందిమల్ల భువనేశ్వరి వడ్డెర సంఘం జాతీయ కార్యదర్శి ఈశ్వర్,రాష్ట్ర నాయకులు కతాల్,జిల్లా అధ్యక్షుడు భూమయ్య,కార్యదర్శి వెంకటయ్య,వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్,జిల్లా నాయకులు ఈశ్వర్,ఆంజనేయులు,బల్ రాం,వెంకటయ్య,గోపాల్,శరవంద,బీచుపల్లి,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.




హాజరైన వడ్డెర కులస్తులు

## రాజీ మార్గమే రాజమార్గము..

### న్యాయ సేవలపై అవగాహన కల్పించిన జడ్జి ఉమర్

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 5 ప్రభాతవార్త :** రాజీ మార్గమే రాజమార్గమని, రాజీ పడితే ఇరువర్గాలు గెలుస్తాయని నారాయణ పేట జిల్లా ప్రిన్సిపల్, జూనియర్ జడ్జి మహ్మద్ ఉమర్ అన్నారు. మక్తల్ మండలంలోని సంగంబండ, మాగనూరు మండలంలోని నేరెడుగామ్, వర్క్యూరు, ఉజ్జెల్లి గ్రామాల్లో ప్రజలకు న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జడ్జి ఉమర్ మాట్లాడుతూ, ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలపై ఎప్పుడూ దృష్టి సారించాలని, మంచి



చదువు ఉంటే చాలావరకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండవచ్చని అన్నారు. టీనేజ్ బాలురు చాలా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వరకట్న వేధింపులకు గురయితే న్యాయపరంగా పోరాడాలని సూచించారు. ఆర్థిక స్థోమత లేని వారికి ప్రభుత్వం ఉచిత న్యాయసేవలు అందిస్తుందని చెప్పారు. రాజీపడితే పడిత సమయంతో పాటు డబ్బులు సైతం ఆదా చేసుకోవచ్చని సూచించారు. అనంతరం ఆయా గ్రామాల నతలు జడ్జిని శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా డిప్యూటి చీఫ్ డిఫెన్స్ కౌన్సిల్ దత్తాత్రేయ, లక్ష్మిపతిగౌడ్, అసిస్టెంట్ లీగల్ డిఫెన్స్ కౌన్సిల్ నాగేశ్వరి జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్, మండల వ్యవసాయ అధికారి మిథున్, న్యాయవాదులు సూర్యప్రకాష్, సురెందర్, వాలంటీర్ హాజమ్మ, మానవ హక్కుల సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి గవినోళ్ల జైపాల్‌రెడ్డి, నారాయణ, శాంప్ప, సర్పంచ్ రాజు, సర్పంచ్ కేశవరెడ్డి,ఎంపిటిసి బలరాంరెడ్డి, నేరెడుగాం సర్పంచ్ అశోక్‌గౌడ్ ఎంపిటిసి ఎల్లారెడ్డి, వర్క్యూర్ సర్పంచ్ భర్త మల్లారెడ్డి, వైస్ ఎంపిపి తిమ్మప్ప, ఉజ్జల్లి సర్పంచ్ లక్ష్మమ్మ, నర్సింగప్ప పాల్గొన్నారు.

## గద్వాల పట్టణ కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు భారీ ఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరిక

### వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే

**గద్వాల్ పత్రినిధి నవంబర్ 5 ప్రభాతవార్త:** గద్వాల్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు గద్వాల్ పట్టణం 15వ వార్డు కౌన్సిలర్ బంగి ప్రియాంక సుదర్శన్ ఆధ్వర్యంలో గంజిపేటికి చెందిన బిజెపి, కాంగ్రెస్‌నాయకులు,కార్యకర్తలు, మహిళలు, యూత్ సభ్యులు దాదాపు 350 మందికి పైగా ఎమ్మెల్యే బండ్ల క్రిష్ణ మోహన్‌కి చైర్మన్‌కి గజామాలతో ఘనంగా సత్కరించారు. 6వ తేదిన జరగబోయే సీఎం కేసీఆర్ ప్రజాఆశీర్వాద బహిరంగ సభను నాయకులు, కార్యకర్తలు, ప్రజ



లు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. అలాగే ముచ్చటగా మూడోసారి సిఎంగా కేసీఆర్‌ని, ఎమ్మెల్యఏగా నన్ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్, వైస్ చైర్మన్ బాబర్, రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు రమేష్ నాయుడు, కోడిగుడ్ల సలాం, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి గెలుపు ఖాయం

**కృష్ణ,నవంబరు 5 ప్రభాతవార్త :** మండలంలోని కున్సి గ్రామంలో ఆదివారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య సమావేశానికి కృష్ణ మండల పార్టీ అధ్యక్షులు రాజప్పగౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్కరు సైనికుల్లాగా పనిచేసి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో వాకిటి శ్రీహరిని గెలిపించి అసెంబ్లీకి పంపే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. దేశంలోనే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు అమోఘంగా ఉన్నాయని రాష్ట్రంలో ఆరు గ్యారంటీ స్కీం పథకాలు విస్తృతంగా ప్రచారం చేసి గెలుపులో భాగస్వామ్యం కావాలని కార్యకర్తలకు దిశానిర్దేశం రాజప్పగౌడ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే...

### -కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

**వెల్దండ, నవంబర్ 05 ప్రభాతవార్త:** రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొట్ర గ్రామానికి చెందిన బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు చెందిన నాయకులు సింగిల్‌విండో వైస్ చైర్మన్ సంజీవ్‌కుమార్‌యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ కాంగ్రె



స్ పార్టీ మెనిఫెస్టోలో ప్రకటించిన 6 గ్యారెంటీ పథకాలతో ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి తిరుగులేదన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో వెంకటేష్‌యాదవ్, మహేష్‌యాదవ్, రాజుయాదవ్, హరికృష్ణ, అల్లాజీగౌడ్, సద్దాం, కృష్ణయ్య, శేఖర్‌యాదవ్, కృష్ణయ్యయాదవ్, మహేందర్‌యాదవ్, శివయాదవ్, జమీర్, శివ, రమేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

## 30న దౌర్జన్య పాలనకు చరమగీతం..

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్

### శ్రీనివాస్‌రెడ్డి గెలుపుకు ఐక్యంగా పనిచేస్తాం.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్

**మహబూబ్‌నగర్ బ్యూరో,నవంబరు 5 ప్రభాతవార్త :** ఎన్నికల్లో వ్యక్తిగత స్వార్థం కోసం పార్టీలు మారుతున్న డ్రామా ఆర్టిస్టుల మాటలు నియోజకవర్గ ప్రజలు నమ్మొద్దని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్ అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వై. శ్రీనివాస్‌రెడ్డితో కలిసి ఆయన విలేఖరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ కోసం నాతోపాటు ఎన్‌పి వెంకటేష్,



సంజీవ్ ముదిరాజ్, బెక్కరి అనిత దరఖాస్తు చేసుకుని చివరి వరకు ప్రయత్నం చేశామని తెలిపారు. పార్టీ అధిష్టానం శ్రీనివాస్‌రెడ్డికి అవకాశం కల్పించిందని తెలిపారు. ఇక్కడికి రావడంలో ఖమ్మం జిల్లా బట్టి విక్రమార్కకు మద్దతుగా ప్రచారం చేయడం వలన కొంత ఆలస్యమైందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర చరిత్రలో మొదటిసారిగా టిఆర్ఎస్ అక్రమ దౌర్జన్య అరాచక పాలనను ఓడించేందుకు పార్టీలకతీతంగా ఉద్యోగ, కార్మిక, ప్రజా సంఘాలు జెఎసిగా ఏర్పడి పోరాడుతున్నాయని తెలిపారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ గత పది సంవత్సరాలుగా ఈ నియోజకవర్గంలో ప్రతిపక్ష పార్టీ నాయకులే టార్గెట్‌గా అక్రమ కేసులు, బెదిరింపులు, దౌర్జన్యాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేశారని తెలిపారు. ఈ పాలనను అంతం చేసేందుకు నవంబర్ 30వ తేదీ ఎప్పుడు వస్తదోనని ఈ ప్రాంత ప్రజలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని డిసెంబర్ 3వ తేదీన ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమన్నారు.

## మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పడిగళ్ల సురేష్ మాదిగ

**మిడ్జిల్,నవంబరు5 ప్రభాతవార్త :** మాదిగల విశ్వరూప మహాసభను విజయ వంతం చేయాలని మిడ్జిల్ మండల కేంద్రంలో డా.బిఆర్ అంబేద్కర్ భవనం దగ్గర ఆదివారం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పడిగళ్ళ సురేష్ మాదిగ మాట్లాడుతూ వచ్చే పార్లమెంట్ సమావేశంలో చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఉన్నా



రు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థానక జాతీయ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ నాయకత్వంలో హైదరాబాద్ పేరెంట్ గ్రౌండ్‌లో మాదిగ, ఉపకుల విశ్వరూపం మహాసభను నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు భారతదేశ ప్రధాని నరెంద్రమోడీ వస్తున్నారని తెలిపారు. జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో నుంచి మాదిగలు, ఉపకులాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎస్‌పి జిల్లా ఇంఛార్జి టైగర్ జంగయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు రాజమాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి వినోద్‌కుమార్ మాదిగ, గాలి యాదయ్య మాదిగ, గణేష్ మాదిగ, బుచ్చయ్య, మావిళ్ళ వెంకటయ్య మాదిగ, దేవయ్య, రాములు, వీరస్వామి మాదిగ, కాంగ్రెస్ పార్టీ మిడ్జిల్ మండలాధ్యక్షుడు అల్వాల్‌రెడ్డి, సత్యంగుప్తా, వంశి, సిద్ధార్థ, సురేష్, రాజు పాల్గొన్నారు.

## ఆదరించండి... అభివృద్ధి చేస్తా..!

### - ఐక్యతతో కలిసి పనిచేద్దాం... కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం.. - కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

**కల్వకుర్తి,నవంబర్05 ప్రభాతవార్త:** కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకే ఎమ్మెల్యేగా బరిలో నిలిచానని, కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని, కల్వకుర్తి గడ్డప కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా కల్వకుర్తి మండలం పంజుగుల, ముకురాల గ్రామాల్లో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్‌తో కలిసి కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వ విధానాలతో నిరంకుశ పాలన సాగిస్తోందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని మండిపడ్డారు. కల్వకుర్తి ప్రస్తుత ఎమ్మెల్యే మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన నియోజకవర్గాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని, మాటలు తప్ప చేసిందేమి లేదని, దీంతో నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైందని ఆరోపించారు. నియోజకవర్గంలో సాగునీటి సమస్యను కూడా తీర్చలేదని, ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయడంలో, విద్యా వ్యవస్థను అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో మిగిలి ఉన్న కాల్వ నిర్మాణ పనులు కూడా పూర్తి చేయ లేదని విమర్శించారు. త్వరలో నిర్వహించే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజా సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని, ఆరు గ్యారెంటీ పథకాలను అందిస్తామని హామీ ఇచ్చా



పంజుగుల గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న కసిరెడ్డి

రు.రాష్ట్రంలో బీఆర్ఎస్‌పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని,తెలంగాణలో ప్రజాస్వామ్య పాలనను తీసుకొచ్చేందుకు,తెలంగాణ అభివృద్ధి కోసం ప్రజలు, నాయకులు ఐక్యతగా పనిచేసి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించు కోవాలన్నారు.

**అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం...**

అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కల్వకుర్తి కాంగ్రెస్ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కుర్మిద్ద, మార్చాల గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల ఆకర్షితులై వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.



ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కసిరెడ్డి నారాయణరెడ్డి



పార్టీలో చేరిన నాయకులకు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలన్నారు. కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచి అగ్రభాగాన నిలుపుతానన్నారు. ఆరు దశాబ్దాల తెలంగాణ అకాంక్షను నేరవేర్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు కల్వకుర్తి నియోజకవర్గంలో నవంబర్ 30న నిర్వహించే ఎన్నికల్లో హస్తం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## దేవరకద్రలో ఊపందుకొన్న బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం..

### - ప్రజాప్రతినిధులు,నాయకుల సుడిగాలి పర్యటన

**దేవరకద్ర,నవంబరు 05 ప్రభాతవార్త:** దేవరకద్ర మండలంలో ఆదివారం బీఆర్ఎస్ నాయకులు ముమ్మరంగా ఎన్నికల ప్రచారం చేశారు.ప్రజాప్రతినిధులు,నాయకులు సుడి గాలి పర్యటన చేశారు.ఇంటింటికి తిరిగి తమకే ఓట్లు వేయమని అభ్యర్థించారు.గత వారం రోజులుగా బీఆర్ఎస్ నాయకులు ఈ ప్రచారాన్ని చేస్తున్నారు.దేవరకద్రలోని అయా వార్డులలో పార్టీ నాయకులు ముమ్మరంగా తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు.వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓట్లేసి గెలిసాంచాలని ఓటర్లను కోరుతున్నారు.దేవరకద్రలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జెట్టినరసింహ్మారెడ్డి,వ్యవసాయమార్కెట్ చైర్మెన్ విజయవెంకటేశ్,మాజీ యంపీటీసీ ఉస్కిళ్ళ వెంకట్రాములు, మూడా సభ్యుడు కరుణం రాజుల అధ్వర్యంలో ఆయా వాడల్లో ముమ్మరంగా ప్రచారం చేశారు.బీఆర్ఎస్ పార్టీ ఇదివరకు చేపట్టిన ప్రజాసంక్షేమ పథకాలను వారు ప్రజలకు వివరించారు.వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆల వెంకటేశ్వ



దేవరకద్రలో ప్రచారం చేస్తున్న నాయకులు

ర్‌రెడ్డికి అత్యధికంగా ఓట్లేసి గెలిపించాలని ఓటర్లను వారు అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో వీరప్పయ్య దేవస్థానం చైర్మెన్ శివానంద్,పార్టీ పట్టణ అధ్యక్షుడు మున్నూరు బాల్‌రాజ్,నాయకులు కొండ భాస్కర్‌రెడ్డి,కొండ శ్రీను,దొబ్బలి అంజనేయులు,జగన్,మెడికల్‌షాపు రాము, యుగేందర్‌రెడ్డి,చల్మారెడ్డి,రాధాకృష్ణ,నరేశ్,కుర్వ రాము,పురేందర్‌లతో పాటు పార్టీ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

**గ్రామాలలో నేతల ప్రచారం..** దేవరకద్ర మండలంలోని ఆయా గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఆయా గ్రామాల బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు ఈ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.ఇంటింటికి తిరిగి తమకే ఓట్లు వేయమని అభ్యర్థించారు..పార్టీ చేపట్టిన ప్రజాసంక్షేమపథకాలను,ఎన్నికల మెనిఫెస్టోను ప్రజలకు వివరించారు. దేవరకద్ర మండలంలోని వెంకటాయపల్లిలో సర్పంచ్ సక్కరి అంజనేయులు అధ్వర్యంలో, జీన్గరాలలో సర్పంచ్ శ్యాసుందర్‌రెడ్డి,చౌదర్‌పల్లిలో సర్పంచ్ యుగేందర్‌రెడ్డి, కౌకుంట్లలో యంపీటీసీ కిష్టన్న,తుమ్మలి శేఖర్‌రెడ్డి,శ్రీకాంత్‌ల అధ్వర్యంలో ప్రాచారం నిర్వహించారు.బస్వాపూర్‌లో సర్పంచ్ హన్మంతు అధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు.అలాగే లక్ష్మీపల్లి,పెద్దరాజమూర్,కోయిల్‌సాగర్,నాగారం,పెద్దగోప్లాపూర్‌లలో కూడ బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పార్టీ నాయకులు,కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.



రైల్వేస్టేషన్ ఏరియాలో ప్రచారం చేస్తున్న నాయకులు

## దీపక్ ప్రజ్ఞ గ్రామాల పర్యటన..

**అలంపూర్,నవంబర్5 (ప్రభాతవార్త):** మండలం బొంకూర్, మేన్ని పాడు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన అలంపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి ఎస్ ఏ సంపత్ కుమార్ తనయుడు ఎస్ ఎస్ ప్రజ్ఞ 6 గ్యారంటీల మరియు తుమ్మిళ్ల లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు గుర్చిఇ వివరిస్తూ గడపగడపకు తిరుగుతూ రైతులు, పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరిక. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజలు అభివద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం. ఇంటింటికి తరుగుతూ కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేస్తూ ప్రజలకు వివరించడం జరిగింది. రాష్ట్రంలో పేద ప్రజలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని.. రాష్ట్రంలో



కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వంద రోజుల్లో గ్యారంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామిలు అన్ని అమలు చేస్తువదని చెప్పడం జరిగింది..

**మహాలక్ష్మీ పథకం..** ప్రతి మహిళకు ప్రతి నెల రూపాయలు 2500,లు 500కిగ్యాస్ సీలండర్ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం. రైతు భరోసా పథకం కింద ప్రతి రూ.15000 లు రూ.12000,లు కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు వరి పంటలకు రూపాయల 500 బీనస్ గృహ జ్యోతి పథకం ప్రతి ఇంటికి అవసరాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇంటి పథకం ఇంటి స్థలం,గృహ నిర్మాణానికి 5 లక్షలు అందించనున్నారు. యువ వికాస పథకం కింద ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్యా భరోసా కార్డు, చేయుత పింఛన్ ఆసరా పెన్షన్ 4,000/నరూపాయలకు పెంపు కల్పించనుందని తెలియడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మన్యంకొండలో కన్నులపండువలా తిరుచ్చిసేవ..

### - అలంకరణలో శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి దర్శనం

**దేవరకద్ర,నవంబరు 05 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారు తిరుచ్చిసేవపై స్వామివారిని ఊరేగించారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు శ్రీదేవిభూధేవి సమేతంగా స్వామివారి తిరుచ్చిసేవను నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తి పారవశ్యంతో పులకరించిపోయారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు,తదితర పూజలను నిర్వహించారు.అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వహించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.



స్వామివారికి హారతి ఇస్తున్న చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..** మన్యంకొండలో తిరుచ్చిసేవ సందర్భంగా స్వామి వారు తిరుచ్చిసేవపై శ్రీదేవిభూధేవి సమేతంగా ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొండకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈట శ్రీనివాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలకమండలి సభ్యులు,పర్యవేక్షకుడు నిత్యానందచారి,సిబ్బంది సుదర్శన్,నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గూటికి జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్..

### మక్తల్ ఎమ్మెల్యే తీరుతో నాలుగున్నర సంవత్సరాలు నరకం అనుభవించాం

**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 5 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీకి భారీషాక్ తగిలింది. నారాయణపేట జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ వనజమ్మ ఆంజనేయులుగౌడ్ కాంగ్రెస్ కండు కప్పుకోనున్నారు. అదే బాటలో పలువురు ఎంపిటిసిలు ఉన్నారు. తమ గ్రామాలకు నిధులు ఇవ్వక గ్రామాలను అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చి ఎన్నికయ్యామని, స్థానిక ఎమ్మెల్యే తమను పట్టించుకోకపోవడం, ఒంటెద్దు పోకడలు, నియంతృత్వ పోకడలు తట్టుకోలేక కాంగ్రెస్ గూటికి వెళుతున్నట్లు అన్నారు. ఆదివారం మక్తల్ పడమటి ఆంజనేయస్వామి గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మక్తల్ ఎమ్మెల్యే అభ్యర్థి వాకిటి శ్రీహరి దగ్గర మంతనాలు జరిపి సంతృప్తి చెందిన వనజమ్మ అనుచరులు, టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకోవడానికి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్లారు. అంతకు ముందు మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గం



జడ్పీ ఛైర్‌పర్సన్ వనజమ్మ ఆంజనేయులుగౌడ్

అభివృద్ధికి అన్ని రకాలుగా నిధులు, వనరులు ఉన్నా అభివృద్ధి చేయలేదని తాము చేయడానికి ప్రయత్నించిన అడ్డంకులు సృష్టించారని, నియోజకవర్గం అభివృద్ధి విషయంలో ఎందుకు సుముఖత చూపడం లేదని, చాలా సందర్భాలు ఎమ్మెల్యేతో అనడం జరిగిందని, జిల్లా పరిష్ నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్న నియంత పోకడతో అడ్డం పడుతున్నారని అందుకు విరక్తి చెంది తెరాసను వదిలి కాంగ్రెస్ గూటికి వెళ్తున్నామని వనజమ్మ ఆంజనేయలుగౌడ్ అనుచరులు అన్నారు. నేడు హైదరాబాద్‌లో నేడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరుతున్నామని వారన్నారు. వారితోపాటు కొన్ని గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపిటిసిలు వారి వెంట వెళ్లారు.

## బహుజన ఆడబిడ్డకు హారతి పట్టిన పల్లెజనం..

### మొదటి పేజీ తరువాయి భాగం..

తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్, చేయూత, వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, బీడీ కార్మికులు, ఒంటరి మహిళలు,



కల్లుగీత కార్మికులు,నేతకార్మికులు,ఫైలేరియా బాదితులకు నెలకు రూ.4000పించన్ పేదలకు 10లక్షలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ భీమా అందిస్తుందన్నారు.ఈకార్యక్రమంలో బండ్లలక్ష్మీదేవి, మధుసూదన్‌బాబు,ఎయిడ్స్, గట్టు కృష్ణమూర్తి, సత్యనారా యణ, శ్రీనాథ్, గట్టు గౌస్, భాషా. రమేష్, బజారన్న, మాచర్ల గోపాల్ తారపురం మహేశ్, తిమ్మప్ప, ముసలన్న, బుడ్డన్న, తిక్కన్న, నరసింహులు, వెంకటేశ్, మల్లేష్, మల్లాపురం మాజీ సర్పంచు గోవిందు, తిమ్మప్ప నాయుడు, ఉపసర్పంచు కంబయ్య, మాధవ్ , బాబురెడ్డి, నరసింహులు, మహేశ్, తదితరులు ఉన్నారు.

## సీఎం సభను విజయవంతం చేయండి

### మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం ఎన్నికల ఇంఛార్జి ఆంజనేయులుగౌడ్



**నారాయణపేట ప్రతినిధి,నవంబరు 5 ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలో మక్తల్ నియోజకవర్గంలో నేడు జరగనున్న ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి తన కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలని గ్రామాల నుంచి అత్యధికంగా ప్రజలు తరలివచ్చి కెసిఆర్ ఇచ్చే సందేశాన్ని గ్రామగ్రామాన ప్రచారం చేయాలని సంక్షేమ పథకాలు మన గెలుపుకు నాంది పలకాలన్నారు. సమావేశంలో మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ రాజేష్‌గౌడ్, నరసింహాగౌడ్, మక్తల్ మండల పార్టీ అధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, టౌన్ పార్టీ అధ్యక్షులు అమరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిన అంబేద్కర్‌నగర్ యూత్



**మక్తల్,నవంబరు 5 ప్రభాతవార్త :** మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన నివాసంలో అంబేద్కర్‌నగర్ యూత్ దాదాపు 20 మంది యువకులు జె. సాగర్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేతో వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గెలిచిన తర్వాత రాబోయే అన్ని పథకాలలో సముచిత స్థానం కల్పించాలని వారు కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉండే ప్రతి కార్యకర్త తనకు సమానమని అందరిని ఒకే విధంగా చూస్తానని అన్నారు.

## మిత్రుడికి ఆర్థిక సహాయం



**గద్వాల ప్రతినిధి నవంబర్ 5 ప్రభాతవార్త:** మిత్రునికి ఆర్థిక సహాయం చింతలపేట గద్వాల గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ ఎస్ఎస్‌సి బ్యాచ్ 2002 బ్యాచ్ మిత్రుడు ఇటీవల మరణించిన మా మిత్రునికి వాళ్ల కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయంగా 30000 మా మిత్ర బృందం వాళ్ల ఇంటికి వెళ్లి శ్రద్ధాంజలి పాటించి వాళ్లకు ఆర్థిక సాయం చేయడం జరిగింది. వాళ్ల కుటుంబానికి ఎల్లప్పుడూ సహాయ సహకారం చేస్తామని మా మిత్ర బృందం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మా మిత్రులు బోయ వెంకట్ రాములు, కురువ శంకర్, తెలుగు రాజ నర్సింహ, హమాలి కాలనీ నరసింహ, ములకలపల్లి ఆర్కే గంజిపేట జమ్మన్న, కురువ వడ్డే వెంకటేశ్, కృష్ణ మిగతా మిత్ర బృందం పాల్గొనడం జరిగింది.



మాట్లాడుతున్న ఎస్పీ యోగేష్ గౌతమ్

## సీఎం కెసిఆర్ పర్యటనకు పటిష్ట బందబస్తు ఏర్పాటు

**- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**

నారాయణపేట ప్రతినిధి, నవంబరు 5 ప్రభాతవార్త: నారాయణపేట పోలీస్ స్టేషన్ల పరిధిలో సాధారణ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పర్యటన సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మక్తల్‌లో సీఎం పర్యటనకు బందోబస్తు ఇన్‌చార్జిగా వనపర్తి ఎస్పీ రక్షితమూర్తి బాధ్యతలు నిర్వహించడం జరుగుతుందని నారాయణపేటలో సిఎం కెసిఆర్ బందోబస్తును జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ పర్యవేక్షించారు. సీఎం కెసిఆర్ పర్యటన సందర్భంగా మక్తల్, నారాయణపేట పరిధిలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మొత్తం 600ల మంది పోలీస్ అధికారులు సిబ్బందితో పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. మక్తల్‌లో ఎల్లమ్మకుంట రోడ్డులోని పబ్లిక్ మీటింగ్, హెలిప్యాడ్, పార్కింగ్‌ల దగ్గర మొత్తం 9 సెక్టార్లుగా విభజించి బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇంఛార్జి ఎస్పీ రక్షితమూర్తి తెలిపారు. నారాయణపేటలోని మిని స్టేడియంలో సీఎం కెసిఆర్ పబ్లిక్ మీటింగ్ ఉన్నందున బందోబస్తును మొత్తం 10 సెక్టార్లుగా విభజించి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగింని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు. బందోబస్తును హెలిప్యాడ్, రోడ్డు ఓపెనింగ్ పార్టీలు, రుఫ్‌టాప్, రోప్ పార్టీ, పబ్లిక్ మీటింగ్, డయాస్, పార్కింగ్ మొదలగు ప్రదేశాలలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. సీఎం కెసిఆర్ పర్యటన సందర్భంగా మక్తల్ శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో నారాయణపేట మార్కెట్ యార్డులో పోలీస్ అధికారులకు సిబ్బందికి ఎస్పీ భద్రతాపరమైన సూచనలు ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ పర్యటన సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది తమకు కేటాయించిన ప్రదేశాలలో అప్రమత్తంగా ఉండాలని, విధులు నిర్వర్తించే సమయంలో సంయమనం పాటించాలని ఎస్పీ సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డీఎస్పీలు కె.సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



చాగాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్

## వంద రోజుల్లోనే 6 గ్యారంటీలు అమలు చేస్తాం

**కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ ముమ్మర ప్రచారం**

ఇటిక్యాల,నవంబరు 5 ప్రభాతవార్త : ఈనెల 30వ తేదీన జరిగే సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించి అధికారంలోకి రాగానే 100 రోజుల్లోనే 6 గ్యారంటీ పథకాలను అన్ని వర్గాల పేద ప్రజలకు ఇస్తామని అలంపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆదివారం మండల పరిధిలోని ధర్మ వరం, చాగాపురం గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ ప్రజలకు వివరిస్తూ ఇంటింటి ప్రచా రం నిర్వహించారు. ఆదివారం మండల పరిధిలోని ధర్మవరం, చాగాపురం గ్రామాలలో కాంగ్రెస్ అభ్యర్థి సంపత్‌కుమార్ ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలతో మమేకమై ముందుకు సాగుతూ పది సంవత్సరాలుగా కెసిఆర్ పాలనలో రైతులు, నిరుద్యోగులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలను మోసం చేస్తూ వచ్చారని బిఆర్ఎస్ పార్టీకి ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని ప్రచారంలో ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. అదేవిధంగా కళాకారులు ఆటపాటల ద్వారా కెసిఆర్ చేసిన మోసాలపై ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు అందుతాయని కళాకారులు ఆట పాటల ద్వారా వివరించారు. కాంగ్రెస్ అభ్యర్థి ప్రచారంలో గ్రామాలలో ప్రజలు వారికి ఘన స్వాగతం పలుకుతూ ఆహ్వానిస్తున్నారు. ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు సోమనాద్రి జోగులరవి, వెంకటేష్ యాదవ్, రుక్మానందరెడ్డి, ఎంపిటిసి రాముడు, అల్లా బకాష్, మెడికల్ మద్దిలేటి, నారాయణనాయుడు, రుక్మానందరెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.

## టిఆర్ఎస్, బిజెపి పార్టీలకు ప్రజలే బుద్ధి చెప్పాలి

**పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి,కేశం నాగరాజు గౌడ్**



అమరచింత, నవంబర్ 5, ప్రభాత వార్త : బడుగు బలహీన వర్గాల పార్టీ కాంగ్రెస్ పార్టీ మక్తల్ నియోజకవర్గం అభ్యర్థి వాకిటి శ్రీహరిని ప్రజలు ఆదరించాలని పిసిసి రాష్ట్ర అధికార ప్రతినిధి కేశం నాగరాజు గౌడ్ ప్రజలను కోరారు. ఆదివారం అమరచింత మండల కేంద్రంలోని మక్తల్ కాంగ్రెస్ అభ్యర్థి వాకిటి శ్రీహరి కి మద్దతుగా కుమ్మరి వీధి, ఎస్సీ కాలనీలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి, అయూబ్ ఖాన్, మక్తల్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు విష్ణువర్దన్ రెడ్డితో కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరిగే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని అధికారంలోకి వచ్చిన తక్షణమే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి టిఆర్ఎస్, బిజెపి పార్టీలు ఓర్వలేకి అబద్ద ప్రచారాలు చేస్తున్నారని అలాంటి మాటలు నమ్మకుండా ప్రజలు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. టిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ బందు ఇస్తామని, దళిత బంధు ఇస్తామని బిసి, దళితులను మోసం చేశాయని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వాకిటి శ్రీహరి విజయానికి పార్టీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కేజీ మహేందర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అరుణ్ కుమార్, శ్యామ్ ప్రకాశం, తౌఫిక్, విష్ణు, నాగు నాయక్ పాల్గొన్నారు.

## సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ జీడిమెట్లను సందర్శన

ధరూర్,నవంబరు 5 ప్రభాతవార్త : క్షేత్ర పరిశోధనలో భాగంగా 2022,2023వ బ్యాచ్ దేశి ట్రైనర్ సురేష్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ జీడిమెట్లను సందర్శించారు. హైటెక్ నర్సరీ గురించి, కొత్త కొత్త టెక్నాలజీ కొత్త వంగడాలు నాణ్యమైన నర్సరీ తయారు చేసి రైతులకు అందించే విధంగా సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇందులో పాలి హౌస్‌లో తీగజాతి కూరగాయల సాగు, పూలసాగు గురించి వివరించారు. పాలి హౌస్‌లో ఉన్న మొక్కలు వాటి పెరుగుదలను అనుసరించి ఫర్టిగేషన్ రసాయన ఎరువుల మిశ్రమాన్ని తయారు చేసుకున్న తర్వాత మిశ్రమం ఉదజని చూచి 5నుంచి 7 మధ్యలో అంటే మొక్కలు పెరుగుదల బాగుంటుందని, ఉదజని సూచి ఎక్కువగా ఉంటే 10,20 శాతం ఆమ్లాలను తక్కువగా 10 శాతం క్షారాల మిశ్రమాన్ని కలపాలని సూచించారు. అదేవిధంగా నత్రజనిని నైట్రేట్ రూపంలో ఎక్కువ రోజులు అందిస్తే ఉదజని సూచిక పెరుగుతుంది. సెంటర్ ఆఫ్ ఎక్సెన్స్ వారు ప్రభుత్వం రైతులకు హైటెక్ నార 80 శాతం మే సబ్సిడి ఇస్తుంది. రైతులందరు ముందుగా ఉద్యానవన శాఖ అధికారులను కలిసి మనకు ఏ నార కావాలి అంటే ఆ నార వారు పెంచి మనకు ఇస్తారు ముందు గా అప్లికేషన్ పెట్టి నెల రోజులు అక్కడే పెంచి మనకు కావాల్సిన నార మనకు అందిస్తారు. కావున మంచి మేలైన హైటెక్ నార రైతులందరు తీసుకొని వారి పొలాలలో విత్తుకుంటే అధిక దిగుబడిని, నాణ్యమైన పంట వస్తుంది. దీనివల్ల అధిక దిగుబడి వస్తుందన్నారు.

## ప్రజా ఆశీర్వాద సభకు తరలిన నాయకులు

వెల్దండ, నవంబర్ 5 ప్రభాతవార్త: బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్య ర్థి జైపాల్‌యాదవ్‌కు మద్దతుగా ఆమనగల్లు మున్సిపాలిటిలో నిర్వ హించిన ప్రజా ఆశీర్వాద సభకు వెల్దండ మండలంలోని ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో వెల్దండ మండల కేంద్రానికి చేరుకున్నారు. ఇక్కడి నుంచి ఏర్పాటు చేసుకున్న వాహన శ్రేణిలో సభకు తరలివెళ్లారు. ప్రజా ఆశీర్వాద సభకు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు నాయకులు తరలివెళ్లారు.

# దేవరకద్రపై కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం

**కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జి మధుసూధన్‌రెడ్డి**

**దేవరకద్ర టు కోయిల్‌సాగర్ భారీ కాంగ్రెస్ బైక్ ర్యాలీ**



దేవరకద్ర, నవంబరు 5 ప్రభాతవార్త: దేవరకద్ర గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురేస్తామని దేవరకద్ర నియోజకరవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూధన్‌రెడ్డి(జీయంఆర్) ధీమా వ్యక్తపరిచారు. దేవరకద్ర మండలంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా దేవరకద్ర నుంచికోయిల్‌సాగర్ వరకు కాంగ్రెస్ పార్టీ దాదాపు 500 మందితో భారీ బైక్ ర్యాలి నిర్వహించింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూధన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మధుసూధన్‌రెడ్డి ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశాలలో మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో దేవరకద్ర గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురేసి తీరుతామన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికలు నీతికి, అవినీతికి మధ్యన జరుగుతున్నాయన్నారు. నీతి అనేది కాంగ్రెస్ వైపు ఉందన్నారు. దేవరకద్ర నియోజకవర్గంలో ప్రజలు న్యాయం వైపు ఉండటానికి సిద్ధమయ్యారన్నారు. దాదాపు 15 రోజులుగా నియోజకవర్గంలో స్వచ్ఛందంగా చాలా మంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ పై ప్రజలు గత 9 ఏండ్లుగా విసుగు చెందారన్నారు. ఇక అక్రమాలకు పాతర వేసే సమయం ఆసన్నమైందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలు ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తాయన్నారు. వచ్చే ఎన్నికల్లో పగటి కలలు కంటున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. బీఆర్ఎస్ సంక్షేమ పథకాలను ప్రజల నమ్మడం లేదన్నారు. మోసాలకు ఎండగట్టడానికి ప్రజలు ఎన్నికల కోసం కళ్ళు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారన్నారు. గ్రామా టలలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బ్రహ్మరథ ం పడుతున్నారన్నారు. గత 10 ఏళ్ళుగా న్యాయవాది వృత్తిని వదిలేసి అన్ని



విధాలుగా ప్రజల కష్టసుఖాలలో పాలుపంచుకొంటునా ్ననని అన్నారు. డబ్బులు సంపాదించాలన్న తలంపుతో,పేరు సంపాదించాలన్న ఆశతో నేను రాజకీయాల్లోకి రాలేదన్నారు. ప్రజాసేవ చేయాలన్న లక్ష్యంతో రాజకీయాల్లోకి రావడం జరిగిందన్నారు.

**మధుసూధన్‌రెడ్డికి ఘనస్వాగతం..**

దేవరకద్ర మండలంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుసూధన్‌రెడ్డి ఆదివారం చేసిన ఎన్నికల ప్రచారానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు బ్రహ్మరథం పట్టారు. మహిళల బొడ్డెమ్మలు, చిన్నారుల కోలాటాలలో హోరెత్తించారు. ఆయా గ్రామాలలోని దేవాలయాలలో మధుసూధన్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోయిల్‌సాగర్, చిన్నరాజమూర్, పెద్దరాజమూర్, నాగారం, బాస్వాపూర్, అడవిఅజిలాపూర్, నాగన్నపల్లె, నార్లోనికుంట గ్రాయాలలో పార్టీ నాయకులతో మధుసూధన్‌రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

# మహబూబ్‌నగర్‌లో చిచ్చు పెట్టకండి

**అవాకులు చవాకులు మాట్లాడితే సహించం..**

**విలేకరుల సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు, వైస్ ఛైర్మన్ గణేష్, డిప్యూటి ఫ్లోర్ లీడర్ కట్టా రవికిషన్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్, నవంబరు 5 ప్రభాతవార్త:** మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాధా అమర్, కాంగ్రెస్ నాయకుడు ఎన్పీ వెంకటేష్ తమ స్థాయిని మరచి మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై అవాకులు, చవాకులు మాట్లాడితే సహించేది లేదని మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింహులు అన్నారు. వాళ్లు వాళ్లు గొడవపడి క్రైమ్‌చేసి జైలుకు వెళితే మంత్రికి ఏంటి సంబంధం అని ఆయన ప్రశ్నించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఒప్పందం మేరకు గోపాల్ యాదవ్ భార్యకు మరో రెండున్నరేళ్ల ఛైర్‌పర్సన్ పదవిని అప్పగించాల్సి ఉండగా ధర్మం తప్పి పార్టీ ఫిరాయించి ఆర్ఎస్‌లో చేరిన రాధా అమర్ కూడా విశ్వసనీయత గురించి మాట్లాడితే జనం నవ్వుకుంటుందని అన్నారు. ఆమె భర్త అమర్‌కు కూడా మార్కెట్ కమిటి ఛైర్మన్ పదవి ఇచ్చి గౌరవించినా వారికి విశ్వాసం లేకుండా పోయిందన్నారు. తప్పుచేసి జైలుకు వెళ్లినవారు కూడా న్యాయం, ధర్మం గురించి మాట్లాడుతుండడం విడ్డూరంగా ఉందన్నారు. తప్పుచేసిన వారికి కులం, మతం ప్రాతిపదిక ఉండదన్నారు. గత పదేళ్లుగా ఎప్పుడూ లేని విధంగా మహబూబ్‌నగర్ ప్రశాంతంగా ఉందన్నారు. మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు.

**పి చంద్రశేఖర్‌ను విమర్శించేస్థాయి వెంకటేష్‌కు లేదు**

మాజీమంత్రి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్‌ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకుడు వెంకటేష్‌కు లేదని మున్సిపల్ వైస్ ఛైర్మన్ గణేష్ అన్నారు. బిజెపి మాజీ మంత్రి చంద్రశేఖర్‌ను, కాంగ్రెస్ మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్‌కు టికెట్లు ఇవ్వనందుకు, అన్యాయానికి గురి చేసినందుకే వారు బిఆర్ఎస్ పార్టీలో చేరారని ఆయన అన్నారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నవారిని విమర్శించే స్థాయి వెంకటేష్‌కు లేదని అన్నారు.



**తప్పుచేస్తే చట్టం తనపని తాను చేస్తుంది**

తప్పుచేస్తే చట్టం తనపని తాను చేస్తుందని, తప్పు చేసిన వారిపై పోలీసులు కేసులు చేస్తారని బిఆర్ఎస్ మున్సిపల్ డిప్యూటి ఫ్లోర్ లీడర్ కట్టా రవికిషన్‌రెడ్డి అన్నారు. రెండున్నరేళ్ల మున్సిపల్ ఛైర్‌పర్సన్ పదవి కోసం పార్టీ ఫిరాయించి పదవి అనుభవించి ఇప్పుడు విమర్శలు చేయడం రాధా అమర్‌కు తగదన్నారు. బిజెపికి చెందిన వ్యక్తికి రాత్రికి రాత్రే కాంగ్రెస్ టికెట్ ఇచ్చారని ఈ విషయంలో కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఆవేదన చెందుతున్నారని, అలాంటి వ్యక్తికోసం పని చేసేందుకు కూడా బాధపడుతున్నారని రవికిషన్‌రెడ్డి తెలిపారు. మరోసారి మంత్రి శ్రీనివాస్‌గౌడ్ భారీ మెజార్టీతో గెలుస్తారన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శివరాజ్, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి, కౌన్సిలర్ అనంతరెడ్డి, నాయకులు ప్రశాంత్, శ్రీకాంత్‌రెడ్డి, చందు పాల్గొన్నారు.

## నాకు అవకాశం కల్పించండి

**బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అశ్వత్థామ రెడ్డి**



వనపర్తి ప్రతినిధి, నవంబర్ 5, ప్రభాతవార్త : హుజురాబాద్ ఉప ఎన్నికలను ఎదుర్కోవడానికి దళిత బంధు పథకం ప్రకటించి ఆచరణలో మాత్రం నీరు కార్చి దళితులను మోసం చేశాడని మోసగాడు సీఎం కేసీఆర్ అని బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అశ్వత్థామ రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని శ్రీ లక్ష్మి కృష్ణ గార్డెన్ లో బిజెపి వనపర్తి అసెంబ్లీ బూత్ కమిటీల ఆత్మీయ సమ్మేళనం అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వనపర్తి అసెంబ్లీ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి అశ్వత్థామ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతిలు మాట్లాడుతూ నీళ్లు, నిధులు నియామకాల పేరిట పోరాడి సాధించుకున్న తెలంగాణలో నీళ్ల సోమశిల ప్రాంతం నుంచి రాయలసీమ ప్రాంతానికి తరలిపోయే ప్రమాదం ఉందని, నిధులు కల్వకుంట్ల కుటుంబానికి మెగా కన్‌స్ట్రక్షన్ అధినేతకు ఆంధ్రా గుత్తేదారులకు పంచి పెడుతున్నారని విమర్శించారు. సంక్షేమ పథకాలుగా ప్రచారం చేస్తున్న రైతుబంధు 5 ఎకరాల లోపు 80 శాతం రైతులు ఉన్నారని, 20 శాతం బడా భూస్వాములకు ప్రభుత్వ ధనాన్ని దోచి పెడుతున్నారని, దీని ద్వారా పేద రైతులను మరింత పేదవారిగా ధనికులను మరింత ధనికులుగా మార్చే ప్రయత్నం జరుగుతుందని మండిపడ్డారు. జిల్లా నలుదిక్కుల వ్యాపార సామ్రాజ్యాలను విస్తరించు కనపడిన భూమి వల్ల కబ్జా చేస్తూ సంపాదించిన అవినీతి సొమ్ముతో ఓటర్లను కొనుగోలు చేసి మరో మారు గెలవాలని చేస్తున్న ప్రయత్నాలను విజ్ఞులైన వనపర్తి ఓటర్లు తిప్పి కొట్టి ఉద్యమ నేత అయిన అశ్వత్థామ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో వనపర్తి ఎన్నికల ఇన్‌చార్జ్ గుల్బర్గా ఎమ్మెల్యే, బస్వరాజు, జిల్లా అధ్యక్షులు డా ఏ రాజ వర్ధన్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు యాదగిరి రెడ్డి, రాష్ట్ర నాయకులు సబి రెడ్డి, వెంకటే రెడ్డి, బి.శ్రీశైలం, ఎన్ జ్యోతి రమణ, జిల్లా నాయకులు డి నారాయణ, ఏరామన్ గౌడ్,బి కుమారస్వామి, సీతరాములు, సుమిత్ర గౌని హేమారెడ్డి బాశెట్టి శీను చిత్తారి ప్రభాకర్ పెద్ది రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా..

**బీజేపీ కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లేని సుధాకర్‌రావు**



పాన్‌గల్, నవంబర్ 5,ప్రభాతవార్త : కొల్లాపూర్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి సుధాకర్ రావు పాన్‌గల్, కొల్లాపూర్ నియోజకవర్గంలో 25 సంవత్సరాలుగా అన్ని పార్టీలకు అవకాశం ఇచ్చారని వచ్చే ఎన్నికల్లో బిజెపికి ఒక అవకాశం ఇస్తే విద్య వైద్య ఉపాధి రంగాల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని జాతీయ జనతా పార్టీ కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎల్లేని సుధాకర్ రావు కోరారు. మండలంలోని కేతేపల్లి గ్రామంలో శనివారం రాత్రి బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన ధూం ధాం కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాకారులు నిర్వహించిన ఆటాపాటలు గ్రామస్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ కొల్లాపూర్ నియోజకవర్గాన్ని 25 సంవత్సరాలుగా ఏలిన నాయకులు ఇచ్చిన హామీలను నియోజకవర్గ అభివృద్ధిని విస్మరించి ప్రజలను మోసగించారని విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల ఇచ్చిన హామీలు డబల్ బెడ్ రూమ్ ఇల్లు దళితులకు మూడెకరాల భూమి పంపిణీ ఇంటికో ఉద్యోగం కేజీ టు పీజీ విద్య నిరుపేదలకు ఇంటి స్థలం తదితర హామీలు అమలుకు నోచుకోలేదన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం గత ఎన్నికల్లో ఓటమి చెందిన ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కేంద్ర ప్రభుత్వ సహకారంతో సోమశీల సిద్దేశ్వరం వంచన జాతీయ రహదారి సాధించడం జరిగిందన్నారు. మం డలంలోని వెంగలాయిపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహిం చిన వనపర్తి యాత్రలో భాగంగా కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి బిజెపి అభ్యర్థి ఎల్లేని సుధాకర్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు రామ్మోహన్ రెడ్డి, సుదర్శన్ నాయుడు నరసింహారెడ్డి పాలెం మహేష్‌తో పాటు పలువురు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో తాలుకా కో కన్వీకర్ సంఘనమోని అన్వేష్ మండల అధ్యక్షుడు నాగరాజు జిల్లా, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి రమేష్ మండల నాయకులు రామకృష్ణ సత్యనారాయణ అంజి విగ్నేష్ అనిల్ వంశీ చందు గోడ్ పాల్గొన్నారు.

# అలంపూర్‌లో ప్రతిష్టంబన

ఇటిక్యాల, నవంబరు 5 ప్రభాతవార్త : అలంపూర్ నియోజకవర్గం నుండి అధికార పార్టీ టికెట్‌పై ప్రతిష్టంబన నెలకొంటూ వస్తుండగా అలంపూర్ నియోజకవర్గంలో పలు మండలాల్లోని గ్రామాలలో వారం రోజులుగా సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహాం, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి మద్దతుదారుడు విజయుడు ఉమ్మడి ప్రచారం నిర్వహిస్తూ వస్తున్నారు. రెండు నెలల క్రితమే ముఖ్యమంత్రి కెసిఆర్ అబ్రహాం పేరు అలంపూర్ నియోజకవర్గం నుండి అభ్యర్థిగా ప్రకటించిన నేటికి బిఫామ్ పంపిణీ చేయకపోవడంతో అలంపూర్ నియోజకవర్గ ప్రజలు అయోమయంలో పడ్డారు. సోమవారం ముఖ్యమంత్రి కెసిఆర్ గద్వాల నియోజకవర్గంలో ప్రజా ఆశీర్వాద సభకు హాజరవుతుండగా అలంపూర్ నియోజకవర్గం బిఆర్ఎస్ బిఫాం టికెట్ ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి బలపర్చిన మద్దతుదారుడు విజయుడుకు వచ్చిందని సోషల్ మీడియాలో అదేరకంగా ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి అనుచర వర్గం నాయకులు చెప్పుకుంటున్నారు. నిజానికి ఆగస్టు నెల 21వ తేదీన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ 115 మంది అభ్యర్థుల పేర్లను ప్రకటించిన సంగతి తెలిసిందే. అందులో అలంపూర్ నియోజకవర్గం నుండి సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహాం పేరును కూడా ప్రకటించారు. అంతేకాక గతనెల మొదటి వారం నుండి ప్రకటించిన అభ్యర్థులకు బిఫామ్‌లను ముఖ్యమంత్రి కెసిఆర్ పంపిణీ చేస్తూ వచ్చారు. అయితే అలంపూర్ నుండి ఎమ్మెల్యే అబ్రహాం పేరు ప్రకటించిన నేటివరకు బిఫాం పంపిణీ చేయకపోవడంతో ముందుగానే ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి మద్దతుదారుడు విజయుడు నియోజకవర్గంలో ప్రచారం ప్రారంభించారు. అంతేకాక సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహాం కూడా ప్రచారం ప్రారంభించిన సంగతి తెలిసిందే. 6వ తేదీ సోమవారం గద్వాల నియోజకవర్గంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రజా ఆశీర్వాద సభకు వస్తుండగా అలంపూర్ నియోజకవర్గం నుండి ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి మద్దతుదారుడు విజయుడుకే పార్టీ అధిష్టానం బిఫామ్ కేటాయించిందని సోషల్ మీడియాలో అంతేకాక ఎమ్మెల్సీ చల్లా వెంకట్రాంరెడ్డి మద్దతుదారులు బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. అలంపూర్ నియోజకవర్గం నుండి బిఆర్ఎస్ పార్టీ టికెట్ ఆశిస్తున్న ఇటు సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహాం, మాజీ ఎంపి మంద జగన్నాథం కూడా తమకు టికెట్ వచ్చే పరిస్థితి లేదన్నట్లుగానే వారినుండి వినిపిస్తున్న సమాధానాలు కనిపిస్తున్నాయి. పార్టీ అధిష్టానం నియోజకవర్గం బిఫామ్ టికెట్‌పై తేల్చేవరకు ఇదేవిధంగా ప్రతిష్టంబన నెలకొనే అవకాశాలు ఉన్నాయి. సోమవారం ముఖ్యమంత్రి కెసిఆర్ గద్వాలలో జరిగే ప్రజా ఆశీర్వాద సభకు వస్తుండగా సభలోనే అలంపూర్ అభ్యర్థి ప్రకటన ఉండే అవకాశం ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

అదేవిధంగా చల్లా వెంకట్రామిరెడ్డి విజయుడు సోమవారం ఉదయం మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేసిన అనంతరం ప్రచారం ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అలంపూర్ నియోజకవర్గంలో అధికార పార్టీలో నెలకొన్న ప్రతిష్టంబన ఏ నియోజకవర్గంలో లేదని ఎక్కడ చూసినా ఇదే చర్చ కొనసాగుతుంది. రెండు నెలల క్రితమే అబ్రహాం పేరు ప్రకటించిన బిఫామ్ పంపిణీ చేయకపోవడంతో నెల రోజులుగా అలంపూర్ నియోజకవర్గంలో అధికార పార్టీలో ఏం జరుగుతుందో ఎవరికి టికెట్ దక్కుతుందో శ్రేణులు అయోమయంలో పడ్డారు. వారం రోజుల నుండి టికెట్ ఆశిస్తున్న సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహాం, ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి మద్దతుదారుడు విజయుడు ముమ్మరంగా నియోజకవర్గంలో ప్రచారం సాగిస్తున్నారు. ఏదిఏమైనా బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం అలంపూర్ నియోజకవర్గం బిఫామ్ టికెట్‌పై నెలకొన్న ప్రతిష్టంబనకు సోమవారం గద్వాలలో జరిగే ప్రజా ఆశీర్వాద సభలో ఫుల్‌స్టాప్ పడేనా అనే చర్చ నియోజకవర్గంలో కొనసాగుతుంది.



## బిఆర్ఎస్ పార్టీలో చేరికలు

లింగాల,నవంబరు 5 ప్రభాతవార్త : లింగాల మండల పరిధిలోని జీల్గుపల్లి, అప్పాయిపల్లి, డిసి తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ, బిజెపి కార్యకర్తలు ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు సమక్షంలో హైదరాబాద్‌లో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ గులాబీ పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. అచ్చంపేటలో మళ్లీ గువ్వల బాలరాజు హ్యాట్రిక్ విజయంతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు.



## తెలంగాణ భవితకు కెసిఆర్ భరోసా..

బిజినేపల్లి, నవంబరు 5 ప్రభాతవార్త : తెలంగాణ భవిష్యత్తుకు భవితకు కెసిఆర్ పెద్ద భరోసా అని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. బిజినేపల్లి మండల కేంద్రంలో ఆదివారం వడ్డెమాన్ బిజినేపల్లి గ్రామానికి చెందిన యువకులు, రైతులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతాంగానికి రైతుబంధు వంటి పథకాల ద్వారా ఎరువులు, విత్తనాల కొరకు, రైతులు వడ్డి వ్యాపారుల చుట్టు తిరిగే దుస్థితి తప్పిందని గుర్తు చేశారు. తిరిగి కెసిఆర్ అధికారంలోకి వచ్చాక రైతాంగానికి రైతుబంధు 16 వేల రూపాయలకు పెంచుతారని చెప్పారు. ప్రతిపేద కుటుంబానికి ఐదు లక్షలతో రైతుభీమా తరహాలో అందించనున్నారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోపాల్‌రెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ గంగనమోని కిరణ్, పిఎసిఎస్ ఛైర్మన్ బాలరాజుగౌడ్, రైతుబంధు ఛైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, నందకిశోర్‌రెడ్డి, బాలస్వామి, రాజు, భాస్కర్ ఉన్నారు.



## జలంధర్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం

కృష్ణ, నవంబరు 5 ప్రభాతవార్త: మండలంలోని గుడెబల్లూరు, ముడుమాల్, హిందూపూర్, కృష్ణ, తంగడిగి, కుసుమూర్తి గ్రామంలో బిజెపి బలపర్చిన ఎమ్మెల్యే అభ్యర్థి మాదిరెడ్డి జలంధర్‌రెడ్డికి మద్దతుగా ఆదివారం ప్రచారం ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సోమశేర్‌గౌడ్, జిల్లా మహా సంపాదన ఛైర్మన్ మండల అధ్యక్షులు గోకులపాల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శులు నల్లె నరసప్ప, దండు రాఘవేంద్ర, వివిధ గ్రామాలలో బూత్ కమిటి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, జిల్లా బిజెపి మాసంపర్కం ఛైర్మన్ మజ్జిగ సురేష్, గుడెబల్లూరు ఎంపిటిసి కొంకలు వెంకటేష్ పాల్గొన్నారు.

## కృష్ణానదిలో విద్యార్థి గల్లంతు

కృష్ణ, నవంబరు 5 ప్రభాతవార్త: ఆదివారం మధ్యాహ్నాం 12 గంటల సమయలో అభి తండ్రి హనుమంతు (14)తో పాటు 33 మంది విహారయాత్రకు ముడుమాల్ దగ్గర రాఘవేంద్ర మఠం వద్దకు రెండు క్రూజర్ వాహనాల్లో గుజారియా స్టయిల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కరాటే మాస్టర్ వీరేష్ దగ్గర కరాటే నేర్చుకోవడానికి వచ్చే పిల్లలను తీసుకొని రాగా అభి నీటిలోకి దిగాడు. ప్రవాహం ఎక్కువగా ఉండడంతో అభి కొట్టుకుపోయాడు. తండ్రి హనుమంతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.